EHJ-6-TE

# చరిత్ర పురుషుడు యేసు, ప్రజలు విశ్వసించే యేసు ఒక్కడేనా? కార్యక్రమం 6.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** చరిత్ర పురుషుడు యేసును గురించిన చర్చ నేడు ప్రజలలోను, విద్యాలయాలలోను ఒకే ముఖ్యాంశంగా మారి, Time, News Week, U. S. News & World Report వంటి అనేక మాగజైన్లలో ప్రముఖంగా ఈ చర్చలు ముద్రించబడుతున్నాయి. అంతేకాక, 'Media Jesus Seminar' అనబడే ఒక స్వేచ్ఛా వాదుల బృందం ప్రచురిస్తున్న అనవసరమైన సంగతులకు అధిక ప్రాధాన్యత నిస్తున్నది. క్రొత్త నిబంధన పండితులలో ఈ బృందానికి చెందిన స్వేచ్ఛా వాదులు చాలా తక్కువగా ఉన్నారు.

చరిత్ర పురుషుడైన యేసుకు సంబందించిన చిక్కు ప్రశ్నలను ఈ రోజు లోతుగా పరిశీలించి మాత పక్షపాతం లేని ఆధారాలలోను, క్రొత్త నిబంధనకు సంబంధించిన ఆధారాలలోను చరిత్ర పురుషుడు యేసు, క్రైస్తవులు విశ్వసిస్తున్న యేసు అని నిరూపించే అనేక చరిత్ర సత్యాలను ఈ కార్యక్రమంలో వివరించబోతున్నాము.

ఈనాటి మన అతిధి ప్రపంచ ప్రఖ్యాత వేదాంతి 'హిస్టోరికల్ జీసస్' పుస్తక రచయిత డా. గేరి హెబర్ మాస్. ఈయన మిచిగాన్ స్టేట్ యూనివర్సిటీ నుండి Ph.D అందుకున్నారు. ఆక్స్ఫర్డ్, ఇంగ్లాండు, ఇమ్మానుయేలు కళాశాల నుండి రెండవ డాక్టరేట్ అందుకున్నారు. డా. హెబర్ మాస్, లిబర్టీ విశ్వవిద్యాలయము లోని ఫిలాసఫీ మరియు థియోలాజీ శాఖకు ఛైర్మన్ గా ఉన్నారు. యేసు క్రీస్తు జీవితాన్ని గురించి ఈయన వ్రాసిన వందకు మించిన వ్యాసాలు ప్రముఖ పండిత జర్నళ్లలో ప్రచురితమైనాయి.

నేటి జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో ఏకీభవించండి. పురాతన చరిత్ర పురుషుడు యేసు జీవితాన్ని కూడా ఎందుకు అమితంగా పరిశీలించారో తెలుసుకోండి.

+++

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం. గత కొద్ది వారాలుగా డా. గేరి హెబెర్ మాస్ నేడు లోకంలో విమర్శక పండితులందరు, యేసును గురించి అంగీకరిస్తున్న పన్నెండు చరిత్ర వ్యత్యాసాలను గురించి ప్రేక్షకులతో

వివరంగా చర్చిస్తున్నారు. ఈయన మరి కొంచం ముందుకు వెళ్లి, అందరికీ తెలిసిన ఈ అంశాలలో కేవలం నాలుగింటిని మీరు అంగీకరిస్తే, యేసు క్రీస్తును గురించి చరిత్ర పునాదులలో ఉన్న అనేక సత్యాలను మీరు నమ్మగలరని చెబుతున్నాడు. ఈ రోజు యేసు జీవితంలో మిక్కిలి వివాదాస్పదమైన అంశం - ఆయన శిష్యులకు కనపడడాన్ని గురించి చర్చించబోతున్నాము. ఈ సాక్ష్యాధారం, డా. హెబెర్ మాస్, మిచిగాను స్టేట్ యూనివర్సిటీలో Ph. D. చేస్తున్నప్పుడు, ఈయన క్రీస్తును అంగీకరించి, క్రైస్థవునిగా మారడానికి సహాయపడింది. వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** నేను పదేళ్లు నాస్తికునిగా జీవిస్తున్నప్పుడు, క్రైస్తవులతో వాదిస్తూ, ఆ లిస్టులోని అంశాలను తగ్గించడానికి ప్రయత్నించేవాడినని గతవారం మీతో చెప్పాను. మీకు ఈ సంగతి తెలియదు, 'ఆ సంగతి తెలియదంటూ' వాదిస్తుండేవాడిని. ఐతే కొన్ని సత్యాలు విభ్రాంతి కలిగించాయి. నేను మిచిగాను స్టేట్ యూనివర్సిటీలో Ph. D. చేయడానికి వెళ్లి యేసు క్రీస్తును సమాధిలోంచి లేచిన అంశాన్ని అక్కడ పరిశీలించాను. ఆ యూనివర్సిటీకి సనాతన యూనివర్సిటీ అనే పేరు లేనేలేదు. ఆ యూనివర్సిటీలో కొందరు ప్రొఫెసర్లు నేను చెబుతున్న సంగతులను పూర్తిగా వ్యతిరేకించారు. ఐతే వారు, 'పరవాలేదు. ఐతే బైబిల్లో రాసి ఉన్నది గనుక యేసు లేచాడని చెప్పవద్దన్నారు. నేను ఆ మాటను చెప్పాలనుకోలేదు, ఎందుకంటే అది నా ఉద్దేశం కానేకాదు. కనుక, నేను అన్నిటిలోకి ముఖ్యమైన సంఘటన, యేసు అందరికి కనపడిన సంగతులను గురించి చెప్పాను.

ఐతే చర్చనేలా మొదలు పెట్టాలి? యేసు కనపడిన సంగతుల్ని చెబుతూ, ఆ కథనంలో పండితులందరూ అంగీకరిస్తున్న ఒక ముఖ్యమైన అంశంతో ప్రారంభించుకుందాం. "క్రొత్త నిబంధనలో ఇది ఎలాంటి వాదాలకు తావులేని సత్యం. తాము పునరుత్థానుడైన యేసును చూశామని శిష్యులు నమ్మారని" రెజినాల్డ్ ఫుల్లర్ చెప్పాడు.

ఎందుకిది సత్యమైనది. ఎందుకంటే ఎవరైనా ఒక వ్యక్తి ఇష్టపూర్వకంగా తన జీవితాన్ని ఒకదానికోసం అర్పించినప్పుడు అతడు కమ్యూనిస్టు అయ్యుండవచ్చు, గ్రానైడు మీదికి దూకి ప్రాణాలను అర్పించగలవాడై యుండవచ్చు. రెండవ ప్రపంచయుద్ధంలోని ఆత్మాహుతి పైలెట్లు కావచ్చు. ముస్లిం ఆత్మాహుతి ట్రక్ డ్రైవరులు కావచ్చును. జిమ్ జోన్స్ అనుచరులు కావచ్చును. డేవిడ్ కోరెషు అనుచరులు, లేదా తమను శత్రువులు తీసుకు వెళుతున్నారనుకుని విషంతాగి చెనిపోయే 'కామెట్' ప్రజలు కావచ్చును. ఈ ప్రజలందరిలోను కీలకమేమిటి? వీళ్ళ ప్రవర్తన మనకు కొన్నిసార్లు అర్థం కావచ్చును. ఐతే ఒక సంగతి. తాము నమ్మినదానికొరకే వారు మరణించారు. మరొక కారణం కనిపించదు. అంతరిక్ష వాహనం వస్తున్నదని నమ్మారు. 'COMET' వెనుక ఒక U. F. O. ఉన్నాడని వారు నమ్మారు. దేశం కోసం మరణించడం చాలా

గొప్ప త్యాగమని నమ్మారు. తాము నమ్మిన సిద్ధాంతం కోసం - ఒక వేళ అది కమ్యూనిజమేమో - చచ్చినా పరవాలేదను కున్నారు. ఇది శిష్యులకు కూడా వర్తిస్తుంది. దీనికి వివరణగా యేసు మృతులలోనించి లేచాడని వారు విశ్వసించారని మాత్రమే చెప్పగలం. రుడాల్ఫ్ బుల్ట్ మాన్, 1940 లో వ్రాసిన వ్యాసంలో మామూలు చరిత్ర కారులు. యేసును మొదట అనుసరించిన విశ్వాసులు, తాము పునరుత్థానుడైన యేసును చూశామని నమ్మారన్నాడు. ఇది చాలా ముఖ్యమైన అంశమని నేనంటున్నాను. దీనిలో నుండే పలువురికి కనపడిన సంగతులు బైటకు వస్తున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** తర్వాత, తాము యేసును చూశామని శిష్యులు నమ్మడం వాస్తవమే కావచ్చు ఐతే యేసును చూశామని అనుకోవడం నుండి, నిజంగా యేసును చూసిన స్థితికి వారు ఎలా మారారని మీరిప్పుడు అడుగుతున్నారేమో. నాస్తికునిగా డా. హెబెర్ మాస్ కూడా ఈ ప్రశ్నతో కుస్తీ పెట్టవలసి వచ్చింది. ఆయన కనుగొన్న సంగతి ఇదే.

**డా. గేరి హెబెర్మాస్:** దీన్ని చూస్తున్న ప్రేక్షకులలో పలువురు, "మీరన్నది నిజమే. శిష్యులు యేసును చూశామని తలంచారు". అని ఆలోచించుకుంటూ ఉన్నారేమో. చూశామనుకోవడం నుండి, నిజంగా ఎలా చూడగలిగారు?

దీన్ని క్లుప్తంగా చెబుతున్నాను. నేను ఎటువైపు వెళ్తున్నానో సూచనగా తలుపుతాను. సమాధిలోనుంచి లేచిన యేసును చూశామని వారు తలంచడం రెండు కారణాల్నిబట్టి ముఖ్యమైనది. నేను మీకు మునుపే నోదాహరణంగా వివరించిన ఆరు సత్యాలు. మొదటిగా, ఇలాంటి సహజ సిద్ధాంతాలు పనిచేయవని చెబుతున్నాయి. వారు పునరుత్థానుడైన యేసును చూశామని నమ్మారు. ఐతే వారు భ్రమపడ్డారని కొందరు చెబుతున్నారు. ఆ ఆరుసత్యాలను వాడుకుని ఆ భ్రమలు పనికిరావని గ్రహించాము. కనుక, తాము సమాధి లేచిన యేసును చూశామని వారనుకున్నారు. అలా జరిగియుంటే ఏమయ్యేదని ప్రజలంటారు. అవి పనిచెయ్యవు. సహజ సిద్ధాంతాలు పనిచెయ్యవు. ఐతే ఇక్కడ, తాము యేసును చూశామని అనుకోవడం, యేసును చూడడంగా మారడానికి రెండవ కారణం, ఏమిటనగా, అందరూ అంగీకరించిన ఆ అరడజను సత్యాలతో, యేసును చూసిన తర్వాత తమ జీవితాలు పూర్తిగా మారిపోయాయనే మాటను అందరూ అంగీకరించడమే. అదే దీనిలో ముఖ్యమైన ప్రకటన. పౌలు దీనిలో ఎలా చేరాడు? యాకోబు దీనిలో ఎలా చేరాడు? వారందరు సమాధిలోంచి లేచిన యేసును చూశామన్నారు.

దీన్ని లోతుగా అర్థం చేసుకునేందుకు నేనొక చిన్న కథను చెబుతున్నాను. ఈ ఇతర మతాలన్నిటిలో లేని ప్రత్యేకత ఈ క్రైస్తవ మతంలో ఏమున్నది? జిమ్ జోన్స్ అనుచరులు ఆయనే మెస్సయ్య అని నమ్మరు. వారి

నమ్మకం తప్పు డేవిడ్ కోరెషు కూడా అంతే. హాలే బొప్ తోకచుక్కలు, U F O లు ప్రజలు తమ కోసం వస్తున్నాయని నమ్మారు. ఎవరైనా సరే పొరపాటుగా నమ్మవచ్చు.

శిష్యులను గురించిన ఒక వ్యత్యాసమైన సంగతిని చెబుతున్నాను. యేసు మెస్సయ్య అనీ, ఆయన మృతులలోంచి లేచాడని మాత్రమే చెప్పడం కాదు; ముఖ్యంగా ఆయనను తాము చూశామన్నారు. ఆయన పలుమార్లు కనిపించాడని చెప్పిన తరువాత (1 కొరింథీ 15) క్రీస్తు లేపబడి యుండకపోతే మన విశ్వాసం వ్యర్థమేనని పౌలు చెబుతున్నాడు.

దీన్ని, కిరాణా కొట్టులో మనకు జరిగే మామూలు అనుభవంతోటి పోల్చి చెబుతున్నాను. నేను మిమ్మల్ని నిన్న రాత్రి చూసినప్పుడు మాట్లాడుకున్న సంగతి ఈ రోజు మళ్ళీ మిమ్మల్ని ఏదో అంగడిలో కలిసి, "నిన్న తోటకూర గురించి మాట్లాడుకున్నాం" అన్నాననుకోండి ఐతే ఆ అంగడిలోనే కొనుగోళ్ళకు వచ్చిన మన పలువురు స్నేహితులు, అప్పుడప్పుడూ ఒకరికి ఒకరు ఎదురు పడుతూనే ఉన్నారు. ఇద్దరు, మిమ్మల్ని చూశారు. ఒకసారి నన్ను మాత్రం చూశారు. మరోసారి ఐదుగుర్ని చూశారు. ఉదాహరణకు చెబుతున్నాను. ఒకసారి పన్నెండుగురు మిమ్మల్ని అక్కడ చూశారనుకోండి. నిన్ను నేను అంగడిలో సామాన్లు కొంటున్నప్పుడు మీరు నన్ను చూడలేదని వారితో చెప్పడం వీలౌతుందా? ముఖ్యంగా, మేము నిన్ను ఆ అంగడిలో నిన్న చూశాము. ఒకసారి ఒంటరిగా ఉన్నావు, మరొకసారి చాలామందితో కలిసి ఉన్నావని చెబితే లేదని చెప్పడం వీలుపడదు.

యేసు క్రీస్తు శిష్యులు, "ఆయన తాను దేవుని కుమారుడనని చెప్పడం మేము పూర్తిగా నమ్ముతున్నాము దేవుడాయనను మృతులలోంచి లేపాడనే మాటను, మేము నమ్ముతున్నామన్నారు, ఈ మాటలలోని కొన్ని అంశాలకు, ఇతరులు విశ్వసించిన సంగతులు ఇక్కడ పెద్దగా వ్యత్యాసమేమీ కనబడటం లేదు. ఐతే శిష్యులు మరొక అంశాన్ని జోడించారు" నిన్ను చూశాను. నిన్ను తాకను. ఇది భూలోక సంబంధమైన అనుభవం. ఆయన్ను చూసి విభ్రాంతి చెందామన్నారు. ఐతే ఆయన వారితో కలిసి భోజనం చేశాడు. కలిసి నడిచాడు. సముద్ర తీరాన రొట్టెను పంచాడు. ఆయన మామూలు పనుల్ని చేస్తున్నాడు. ఇదే కిరాణా కొట్టులోని అనుభవం.

నేను మిమ్మల్ని అంగడిలో ఒక్కడినే చూసి, తర్వాత ఇద్దరం చూసి, తరువాత పదిమందిమి చూస్తే ఏమౌతుంది? పౌలు, ఒకేసారి ఐదువందలమంది చూశారన్నాడు. ఒకేసారి ఇంతమంది కొట్టులోకి వెళ్ళలేరు. ఒకర్ని చాలామంది ఒకేసారి చూస్తే, తప్పక చూశామని నమ్మవలసిందే. ఒకరి శవాన్ని గతవారం సమాధివద్ద చూస్తే? మీరు చనిపోగా నేను సమాధికి వచ్చాననుకోండి. ఈరోజు నేను మిమ్మల్ని అంగడిలో చూశాను, నా స్నేహితులందరూ కూడా మిమ్మల్ని అంగడిలో చూశారు. మేమందరం మిమ్మల్ని చూశామని

నమ్మించడానికి ఇంకేమైనా సాక్ష్యాధారాలు కావాలా? ఎన్ని ఎక్కువ ఆధారాలుంటే, అంత మంచిదని చెబుతున్నారు. దీనిని గురించి అనేక రకాల అభిప్రాయాలున్నాయి. ముఖ్యాంశమేమనగా, రెండు సంగతుల్ని నేను విశ్వసించగలను. శవపేటికలో శవాన్ని చూశాను, నేను చేతిని చూసి నిన్ను తాకగా నీవు చనిపోయి ఉన్నావు. తర్వాత నిన్ను అంగడిలో చూశాను. ఎలా వివరించాలో నాకు తెలియడంలేదు. నీవు చేస్తున్న పని సాధారణమైనది. నీవు వస్తువుల్ని కొంటున్నావు. నడిచి వెళ్తున్నావు. మాట్లాడుతున్నావు.

శిష్యులు యేసును విశ్వసిస్తున్నామనలేదు గాని మేము యేసును చూశామన్నారు. యేసును చూశామనే మాటకు మనం ఎలాగైనా న్యాయం చెయ్యాలి. లెవీస్ చెప్పినట్లుగా క్రీస్తు పునరుత్థానమే అద్భుతమైన అంశం. ఆయన నడవడం మాట్లాడటం, తీరంలో భోజనం చేయడం, ఇవన్నీ, సమాధిలోంచి లేచిన తరువాత మామూలుగా జరిగే పనులే. సరుకులు కొనడం మామూలుగా చేసేపనే. నిన్న నిన్ను చూశాను. ఈరోజు నిన్ను సరుకుల అంగడిలో చూశాను. ఇక్కడ ఒక సంగతి. దీన్ని మాత్రం నేను ఎన్నడూ మరిచిపోలేను. అనుమానం వచ్చిన వెంటనే స్నేహితుల వద్దకు వెళ్ళిపోతాను. మనమందరం కలిసి చూశాం" అని వారంటారు. ఇలాంటి అంశాన్నే మనమెక్కడ చర్చిస్తున్నాము. ఔను శిష్యులు విశ్వసించారు. యేసు క్రీస్తు లేచాడని విశ్వసించరు. ఆయనే మెస్సయ్య అని విశ్వసించారు. మిగతా వారెవ్వరికీ లేని ముఖ్యాంశం వారివద్ద ఉన్నది. నువ్వు అంగట్లో అందరితో కలిసి ఉండటం చూశాననే అంశం. నిన్ను అంగట్లో చూడటం పైన నా విశ్వాసం ఆధారపడితే, అది చాలా బలమైన విశ్వాసం. చూడటమే విశ్వసించడమని నమ్మి శిష్యులు ఆనందించడానికి ఇది కూడా ఒక ముఖ్యమైన కారణం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, ప్రజలు అద్భుతాలను అంగీకరించారనీ, దానికి కారణం సాక్ష్యాధారాల భారం సంఘటనలకంటే మించిపోయిందనీ, డేవిడ్ హ్యూమ్ తన ప్రఖ్యాత వ్యాసంలో రెండువందల యాభై సంవత్సరాల క్రితమే వ్రాసాడు. అనగా, మనకందరికీ కలిగిన అనుభవాలను బట్టి చనిపోయినవారు మరల బ్రతికి లేచారని మనము నమ్ముతున్నాము. ఐతే ఈ అభిప్రాయాన్ని మార్చుకోవాలంటే ఎలాంటి సాక్ష్యం లభించాలి? ఇలాంటి, నూతన అసాధారణ సాక్ష్యం శిష్యులకు ఇవ్వబడింది? డా. గేరి హెబెర్ మాస్ ఔనంటున్నాడు. వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** ఒక నిమిషం క్రితం, నేను అంగడిలో మిమ్మల్ని చూచాననే మామూలు విషయాన్ని చెప్పి ఇలాంటి సాధారణమైన సంగతిని నేను నమ్మగలనని ఉదాహరణ రీతిలో మీకు వివరించాను. చూడండి. నా స్నేహితుడొకడు ఈ ఉదాహరణనే, కొంచంగా ప్రక్కకు తిప్పి, దానినే కొంచం మార్చి చెప్పాడు. గతవారం శ్మశానంలో ఒక మృతున్ని చూశాను. ఈ వారం అతడి కుమారుడు "నిన్న మానన్నాను చూశానన్నాడు".

నేను వ్యంగ్యంగా, 'ఔను, నిజమే నని' చెబుతాను. ఐతే అతడు నిజంగా చూశానని నన్ను ఒప్పిస్తాడు. అతడు తన తండ్రిని చూశానని నమ్ముతున్నాడని నాకు అర్థమవుతుంది. శిష్యులు నమ్మినట్లుగా - అతడు - నిజంగా నమ్ముతున్నాడు. ఈ అంశం కొంచం సంక్లిష్టమైనదని నాకు అనిపించింది. అతడీ విషయంలో భ్రమపడ్డాడేమో. ఐతే ఇది భ్రమకాదని నిరూపించే అనేక కారణాలున్నాయి.

చివరిగా, మృతుడు అతడు తండ్రి అనే సంగతిని గమనిద్దాం. ఇది నిజమని ఒప్పుకునేందుకు కూడా దీనిలో కొన్ని సంగతులున్నాయనే అంశాన్ని మనం గుర్తించాలి. నా అంశాన్ని చెబుతున్నాను. చనిపోయిన వారు తిరిగి లేవరని ప్రకృతి సిద్ధాంతాలు చెబుతున్నాయని డేవిడ్ హ్యూమ్ రెండు వందల సంవత్సరాల క్రితం తన వ్యాసంలో రాశాడు. ఐతే కొన్ని సందర్భాలలో, అద్భుతాలు నిజంగానే జరిగాయని మనం గమనించాలని నేను సూచిస్తున్నాను. ఈ సందర్భంలో తండ్రి చనిపోయి తిరిగి లేచాడని సొంతకుమారుడే చెబుతున్నాడు. దీనిని ఎలా నమ్మాలి? విపరీతంగా పెరిగిన సాక్ష్యాధారాల మూలంగా నా స్నేహితుడు మృతుణ్ణి చూశాడు అది భ్రమ కానీ కాదు. పలువురు యేసును చూశారు.

సరే, పలువురు కలిసి ఒకే సారి ఆయన్ను చూశారని చెబుతున్నాం. చనిపోయిన వారు తిరిగి లేవరని డేవిడ్ హ్యూమ్ చెబుతున్న సంగతి ఇక్కడ పనికిరాదని నేనంటున్నాను. ఎందుకు? ఎందుకంటే ఈయన గతవారం చనిపోయాయాడనేందుకు అనేక సాక్ష్యాధారాలున్నాయి. ఐతే వేర్వేరుగాను, గుంపులుగాను అనేకులు ఆయనను సజీవునిగా చూశారని ఆధారాలు దొరికాయి. ఇన్ని బలమైన సాక్ష్యాధారాలు దొరికినందున, ఇలాంటివి జరగవని ఆలోచనల్ని మనం వదిలి వెయ్యాల్సి వస్తున్నది.

ఒక సంగతి చెప్పదలిచాను. సాధారణంగా, అద్భుతాలు జరగవు. ఐతే ఇక్కడ నిజంగానే గొప్ప అద్భుతం జరిగింది. నేను చూశానన్నాడు. యేసును చూసిన శిష్యులు కూడా ఇదే విధంగా తలంచారనుకుంటున్నాను.

సరే, వెనక్కెళ్ళి ఆ ఆరు సత్యాలను గమనిద్దాం. యేసు మృతులలోనుంచి లేచాడని తెలిపే అంశం దీంతో ఏమున్నది? ఆయన మరణించాడు. ఊపిరి అందక మరణించాడు. స్ట్రాస్ చెప్పినట్లు, ఊపిరి అంది స్పృహ వచ్చినా ఆయన మృతులలోంచి లేచాడంటే ఎవ్వరూ నమ్మరు. ఔనా?

రెండవదిగా, పునరుత్థానుడైన యేసును చూశామని పలువురు చెప్పారు.

మూడవదిగా, వారి జీవితాలు మారిపోయాయి. యేసు క్రీస్తూ బోధలను వినినందువలన వారి జీవితాలు మారాయి. క్రీస్తు లేపబడియుండకుంటే మనవిశ్వాసం వ్యర్థమని పౌలు చెప్పాడు.

నాలుగవది - ఇక్కడ పౌలు అనే వ్యక్తి ఉన్నాడు. క్రైస్తవులను చంపేందుకు బయల్దేరాడు. మృతుల్లోంచి లేచిన యేసును చూసే "మనస్సు" అతనికి ఇప్పుడు లేదు. అద్భుతం! యేసు ప్రత్యేక్షమయ్యాడు. అతడు నెలకు

కూలాడు అద్భుతం కలిగిందని బైబిలు చెబుతున్న పునరుత్థానుడైన యేసును చూశానని అపోస్తలుడైన పౌలు రెండుసార్లు చెప్పాడు.

యేసుకు సహోదరుడు, నాస్తికుడైన యాకోబు సంగతేమిటి? అతడు సమాధిలో నుంచి లేచిన యేసును కలిశాడు.

ఈ సంగతులన్నిటిలో అనేకులు యేసును చూసిన అవకాశాలు పెరిగిపోతున్నాయి. చనిపోయిన వారు తిరిగి లేవరనే సూత్రం ఇక్కడ సరిపోతుందని అనిపించడం లేదు. దానిని తొక్కివేసే సాక్ష్యాధారాలు చాలా ఎక్కువగా ఉన్నాయి.

మనం సదా సాధ్యమయ్యే స్థితిపైననే ఆధారపడుతుంటాం. ఇది నిజంగా జరిగిందా? అని ఆలోచించి మనం నిర్ణయించుకోవాలి. ఇది సాక్ష్యాధారమా? ఒక వేళ ఇది జరిగి ఉండవచ్చునని తలంచడంకాక, లభించిన సాక్ష్యాధారాలను బట్టి ఆయన నిజంగానే లేచాడని చెప్పగలగాలి. మీరు చెప్పగలరు. నేనిక్కడ ఏం సూచిస్తున్నానంటే, శిష్యులకు అధిక సంఖ్యలో సాక్ష్యాధారాలు లభించినందున, వారి మనసులు ఇలాగే మారిపోయాయి. వీటినే లూకా 'అనేక రుజువులని' అపోస్తలుల కార్యాలలో వ్రాశాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మిమ్మల్నిప్పుడు వ్యక్తిగతంగా ఒక ముఖ్యమైన ప్రశ్న అడుగుతున్నాను. యేసును గురించిన చారిత్రిక సత్యాల్ని నమ్మినంతమాత్రాన క్రైస్తవ విశ్వాసిగా మారిపోతారా? లేదు. ఐతే, విశ్వాసమనగా ఏమిటి? ఒకడు విశ్వాసిగా ఎలా మారతాడు. డా. హెబెర్ మాస్ వీటికి జవాబుల నిస్తున్నాడు. మీరందరూ జాగ్రత్తగా వినాలి.

**డా. గేరి హెబెర్మాస్:** చూడండి, ప్రజలలో కొందరు దీనిని వ్యతిరేకిస్తున్నారనేది నాకు తెలుస్తున్నది. క్రైస్తవులలో కొందరు, ఈ సాక్ష్యాధారాలన్నీ ఎంతో నమ్మదగినవిగా కనిపిస్తున్నాయి. విశ్వాసం సంగతేమిటి? సాక్ష్యాలు మనల్ని దేవుని వద్దకు చేర్చవంటున్నారు. ఐతే విశ్వాసమంటే శూన్యంలోకి దూకడం కాదు. క్రొత్త నిబంధనలో ఎలాంటి మినహాయింపులు లేకుండా విశ్వాసం సాక్ష్యాధారాలపై ఆధారపడింది. మొదటి కొరింథీ 15:1 లో పౌలు, నేను ప్రకటించిన సువార్తలో మూడు సంగతుల్ని మీకు తెలుపుతున్నాను అన్నాడు. క్రొత్త నిబంధన ఎల్లప్పుడూ, క్రీస్తు దైవత్వం, మరణం, పునరుత్థానాలను గురించి ప్రజలకు ముఖ్యముగా బోధిస్తున్నది. మీరు ఈ సంగతులను నమ్మితే రక్షణ పొందగలరు. నిత్యజీవము లభిస్తుంది.

క్రైస్తవ్యంలో ఎల్లప్పుడూ ఒక సత్యమున్నది. దీన్నే సువార్త సందేశమంటున్నాం. యేసు దైవత్వం, మరణం, పునరుత్థానం, ఐతే సువార్తలో నుండి రక్షణలోనికి ఎలా వెళ్లడం? దీనిలో ఏదో లోపమున్నది. సత్యం విశ్వాసంతో కలిస్తే రక్షణ లభిస్తుందంటున్నాను. ఐనా ఈ మాట సరిగ్గా ఉన్నట్లు లేదు. క్రొత్త నిబంధనలో

సత్యాలపైనా ఆధారపడి మనం విశ్వసించాం. నాకు చరిత్ర అంటే ఇష్టం ఐతే క్రొత్త నిబంధన విశ్వాసం చరితపై ఆధారపడదు. చరిత్ర పురుషుడు యేసుపై ఆధారపడింది. లేక, ఇంకా కచ్చితంగా చెప్పాలంటే, సువార్త సత్యాలలోని యేసు దైవత్వం - మరణం, పునరుత్థానం, విశ్వాసంతో కలిస్తే రక్షణ.

యేసు క్రీస్తును విశ్వసించడమే ముఖ్యాంశం. ఇది వివాహమాడటం వంటిది. ఒక స్త్రీ నాకు అనుకూలవతియైన భార్యగా  నమ్మకం కలిగినది అనుకోండి. ఆమె అనేక రకములైన మంచి పనులను చేసింది. చాలా మంచిది. ఐతే ఒక సంగతి. పెండ్లి ప్రమాణాలు లేకుంటే, వివాహమైనట్లు కాదు. క్రొత్త నిబంధన చెబుతున్న సంగతి ఇదే. ఇదొక సాదృశ్యం. ఐతే యేసును విశ్వసించడం గురించిన క్రొత్త నిబంధన బోదనిది వివరిస్తుంది. ఆయన లోకంలో అనేక అద్భుతాలు చేశాడని మనం నమ్మగలం. ఔను, నా పాపాలకై మరణించి పాతిపెట్టబడి మృతులలోంచి మళ్ళీ లేచాడు. ఆయన దేవుని కుమారుడు. ఐతే క్రొత్త నిబంధన ప్రకారం నేను ఆయన్ను విశ్వసించక పోతే, అంగీకరించక పోతే, నిజమైన క్రైస్తవుణ్ణి కాలేను. కనుక దీని అర్ధమేమిటని గమనించినప్పుడు, ఇదే ఇక్కడ కీలకాంశం. యేసు సువార్త సత్యాలను విశ్వాసాన్ని కలిపితే, రక్షణ లభిస్తుంది. మొదటి కొరింథీ 15 లోని మొదటి వచనాల్లో పౌలు చెప్పిన సంగతి ఇదే.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** వాస్తవాల్ని, విశ్వాసంతో కలిపితే రక్షణ వస్తుందని గేరి చెప్పాడు. మీకొక ప్రశ్న - రక్షణ పొందడానికి మీపైన మీకున్న నమ్మకాన్ని యేసు క్రీస్తు పైకి మారల్చారా? యేసును విశ్వసిస్తామని నిర్ణయించుకోడానికి ఆయన్ను గురించిన చారిత్రక సత్యాలు సహాయ పడతాయి. ఐతే, సత్యాలు మాత్రమే రక్షించవు. సత్యశీలి యేసు మాత్రమే రక్షించగలడు. విశ్వసించిన వారందరు, ఈ సత్యాల సహాయంతోనే క్రీస్తే రక్షకుడని తెలుసుకున్నారు. వారు అనుభవ పూర్వకంగా ప్రార్ధనలో ఆయన వద్దకు చేరుకొని తాము పాపుల మని ఒప్పుకుని, తమ విశ్వాసాన్నంతటిని ఆయనపై నిలిపారు. నీతి కట్టడాలను ధిక్కరించి ప్రజలందరూ దేవునికి దూరమై పోయారని బైబిలు గ్రంధం చెబుతున్నది ఆయన నెదిరించి పాపం చేశాం, దాన్ని గుర్తిస్తున్నామా? రెండవది. యేసు మన పాపములకొరకు, మనకు మారుగా సిలువపై మరణించాడని బైబిలు చెబుతున్నది. మనకొరకు శిక్షను అనుభవించి మన పాప పరిహార క్రయధనాన్ని పూర్తిగా చెల్లించాడు. ఇది ఆయన ఇచ్చిన బహుమతి.

మీరు యేసు వద్దకు వచ్చి పాపులమని ఒప్పుకుని, క్షమాపణ అడిగితే తప్పక క్షమిస్తాడు. మీరు ఆయన ఎదుట ప్రార్ధించి ఆయన హస్తాలకు సమర్పించుకుంటే చాలు. ఆయన మిమ్ములను రక్షిస్తాడు. మీ పాపాలను క్షమించి మీకు నిత్య జీవాన్ని దయచేస్తాడు. ప్రభువు నామమున ప్రార్ధించువాడు రక్షణ పొందునని బైబిలు గ్రంధం చెబుతున్నది.

విశ్వాసాన్ని గురించి మీకు వివరిస్తాను. మీరొక రెండస్థుల భవనంపై ఉన్నారనుకోండి. క్రింది అంతస్థులో మంటలు లేవగానే పైకి పరుగెత్తారు. తప్పించుకునే మార్గం లేదు. అగ్నిమాపక దళం వారువచ్చి ఒక వలను నేలపై బిగించారు. మిమ్మల్ని ఆ వలలోకి దూకమంటున్నారు. మీరు క్రిందనున్న ఆ వలవైపు చూసి నాకు భయం. దూకనన్నారు. "నీకు మాపై నమ్మకం లేదా?" అనివాళ్ళు అడుగుతున్నారు. రెండస్థులపై నుండి దూకాలి కదా! నీకు మరో మార్గముందా? అని వారు అడిగారు. మీ చుట్టూ కమ్ముకుని పైకి లేస్తున్న పొగ మంటల్ని మీరు చూస్తున్నారు.

ఐతే, అగ్నిమాపక దళం మిమ్మల్ని కాపాడ గలరని గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుందా? లేదు. వాస్తవాల్ని గ్రహించగానే రక్షణ దొరకదు. మీరు ఆ మిద్దె చివరకి వచ్చి. అగ్ని మాపక దళాన్ని, క్రిందనున్న వలను నమ్మి ఎగిరి దూకితేనే, మీకు రక్షణ లభిస్తుంది. కొందరికి యేసును గురించిన సత్యం తెలుసు. ఐతే, ఆయనకు మిమ్మల్ని సమర్పించుకొని లేదు వెంటనే ఆపని చెయ్యండి.

అధిక విశ్వాసం రక్షణ నిస్తుందని తలంచకండి. అగ్నిమాపక దళం మాటలని నమ్మి మీరు పనుంది క్రిందికి దూకారనుకోండి, సగం దూరం క్రిందికి పడిన తరువాత, వాళ్ళ చేతుల్లో వలలేదుగాని ఊరకే నిల్చిని ఉన్నారని చూశారు. విశ్వసం ఇప్పుడు సహాయపడగలదా? తగిన దానిపైన, అనగా చేతుల్లో వెలలేని అగ్నిమాపక దళంపైన నిలిపిన విశ్వాసం మిమ్మల్ని రక్షించగలదా? మిమ్మల్ని రక్షించేది విశ్వాసం కాదు. సమర్థులైన అగ్నిమాపక దళం, వలలో నిల్చుని ఉన్నదో లేదో మొదట చూసుకోండి.

దీన్నే, రక్షణకు అన్వయిస్తే మిమ్మల్ని రక్షించే విశ్వాసం కాదుగాని, సమాధిలోనుండి పైకి లేచి, మీ పాపాలను క్షమించి మీకు నిత్యజీవాన్నివ్వగల యేసే మిమ్మల్ని రక్షిస్తాడు. ఆయనపైనే మీ విశ్వాసాన్ని నిలపాలి. విశ్వాసమనగా యేసు వైపు చేతులు చాపి, "నా వద్ద ఏమీ లేదు, నిత్యజీవాన్ని నాకివ్వమని ఆయనను వేసుకోవడమే". ఇస్తానని వాగ్దానం చేశాడు. ఇప్పుడు విశ్వాసంతో ప్రార్థించి ఆయన హస్తాలలోకి సమర్పించుకుని, ఆయన నిత్యజీవాన్నిస్తాడని నమ్ముతారా?

ప్రార్థించండి: దేవా! నేను పాపినని గ్రహించాను. నా పాపం వలన నేను నీ వద్దనుండి నిత్యం దూరమైపోయాను. యేసు నాకు బదులుగా సిలువపై మరణించాడని నమ్ముతున్నాను. తన మరణంతో నా పాపానికి పూర్తి పరిహారం చెల్లించాడు. ఆయన్ను రక్షకునిగా అంగీకరించాను. నన్ను రక్షించినందుకు వందనాలు. యేసు నామములో ప్రార్థిస్తున్నాను. ఆమెన్!.

మీరు ఈవిధంగా ప్రార్థించినట్లైతే, ప్రభువు నామమున ప్రార్థించు ప్రతివాడు రక్షింపబడునని బైబిలు గ్రంధము చెబుతున్నది. కొందరు, "నేనిప్పుడే అలా ప్రార్థించలేను" అంటున్నారేమో. క్రీస్తును అంగీకరించడంలో ఆలస్యం చేసేవారికి డా. హెబెర్ మాస్ చివరి సలహా ఇస్తున్నాడు. వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** మీరు అక్కడ కూర్చుని "ఏం చెయ్యాలో తోచడం లేదు. నేను హైందవుడిని, బౌద్ధమతస్థుడిని, నేను నాస్తికుడిని, దేవుడిని నమ్మను" అని చెబుతున్నారు. సరే, యేసును నమ్మకుండా మీరు వెళ్లిపోగలరు. ఐతే ఒక సంగతి. దీనికి ఎలాంటి ఆధారాలు లేవని చెప్పడం మాత్రం కుదరదు. దీనిలో సత్యం లేదని చెప్పి వెళ్లిపోవడం కుదరదు. దీనిలో సత్యం లేదని చెప్పి వెళ్లిపోవడం కుదరదు. మీరు ఆ ఆరు సత్యాల పట్టికను ఇంకా తగ్గించాలని అనుకుంటున్నారేమో - మేము వాటిల్లో ఒక్కొక్క దాన్ని సమర్థిస్తూ వాదించగలము.

ఐతే, ఇదంతా ఎటు వెళ్తున్నదో తెలుసా? క్రీస్తు పునరుత్థానం వల్లనే మరణపు ముల్లు విరిగిందని పౌలు చెబుతున్నాడు. క్రీస్తు పునరుత్థానం వల్లనే మరణానికి విజయం లేకుండా పోయింది. క్రీస్తు పునరుత్థానం వల్లనే మనకు నిత్యజీవాన్ని పొందే అవకాశం లభించింది. ఐతే, పౌలు వలే మనమూ క్రీస్తును అంగీకరించాలి. ఆ నిర్ణయంపైననే ఇదంతా ఆధారపడి ఉన్నది. ఒకరు తగిన జీవిత భాగస్వామి అనిపించవచ్చు. పెండ్లి ప్రమాణాలు లేకుంటే వివాహమైనట్లు కాదు. యేసు నంగీకరించకపోతే, ఇంకేం మిగులుతుంది? మీరింకా ఆయన బోధనలను అంగీకరించలేదు. "ఓ మరణమా! నీ విజయమెక్కడ? ఓ మరణమా! నీ ముల్లెక్కడ?". "నేను జీవిస్తున్నాను గనుక మీరును జీవించుచున్నారనే" యేసు మాటలతో దీన్ని ముగిస్తున్నాను.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org